

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ - కామారెడ్డి

మంగళవారం, 15 అక్టోబర్ 2024

పేజిలు : 07




# నిజామాబాద్ జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి సీఎంతో ప్రత్యేక సమావేశం

**నిజామాబాద్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

- సోషల్ మీడియాలో సోషల్ సెన్స్ లేకుండా టిఆర్ఎస్ నేతల మాటలు
- విలేకరుల సమావేశంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్

నిజామాబాద్ జిల్లాను పారిశ్రామిక అభివృద్ధి అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే పారిశ్రామిక అభివృద్ధి ప్రణాళికపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించడం జరుగుతుందని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఎన్నికల ప్రణాళిక లేని అంశాలను సైతం ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధియే ద్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. దసరా కానుకగా జిల్లాకు త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ కళాశాల మంజూరు అయ్యిందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9నెలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వివరించారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం కాంగ్రెస్ నేతంలోని యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిందని మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అందులో భాగంగానే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే...

మిగతా 5 లో..

# బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక బోల్తా పడ్డ లారీ

**కామారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

- గ్రామస్తులు కోరిన పట్టించుకోని అధికారులు
- బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ పనులను ఆపి నా వైనం
- రోడ్డు ప్రమాదాలతో బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తికాక ప్రాణాలు పోతున్నాయని పలు గ్రామాల ప్రజల ఆవేదన
- ఇప్పటికి ఆరుగురు మృత్యువాత



బోల్తా పడ్డ లారీ

పేజీ 6 లో..

# అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

**మాచారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



పాల్వంచ గ్రామంలోని నంగునూరు శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంటిలో నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం సోదాలు నిర్వహించగా 11 క్వింటాళ్ల 10 కిలోల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు మాచరెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా అక్రమంగా బియ్యాన్ని అమ్మినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.

# త్వరలో మున్సిపల్ కేంద్రంగా మారనున్న బిచ్కుంద

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం కేంద్రంగా ఉన్న బిచ్కుంద నియోజకవర్గాన్ని మున్సిపల్ గా మారేందుకు రంగం సిద్ధం అవుతుంది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆమోదం పొందిన తర్వాత ప్రతిపాదనలు జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి పంపింది. 2011 జనాభా లెక్కల ప్రకారం బిచ్కుంద పట్టణ జనాభా 13,213 ప్రస్తుతం 17,480 గా ఉంటుందని అధికారులు ప్రతిపాదించారు. నియోజకవర్గ కేంద్రంగా ఉన్న బిచ్కుంద పట్టణ జనాభా 13,213 ఉండగా ప్రస్తుతం 17,480 గా ఉంటుందని అధికారులు ప్రతిపాదించారు 15 వేలకు మించిన జనాభా ఉండడంతో పురపాలికగా మార్చే ప్రతిపాదనకు తీరుపై అధికారుల ఆలోచనలు చేస్తున్నారు.




**– పరిశీలనకు ప్రత్యేక బృందం**

ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఉన్న బిచ్కుంద...

మిగతా 5 లో..

# నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోలు ప్రారంభం - కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**



వచ్చే నవంబర్ మొదటి వారంలో జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పత్తి క్వింటాలుకు సి.సి. ఐ. కనీస మద్దతు ...

మిగతా 6 లో..

## కార్యకర్తలు పార్టీకి కట్టుబడి పని చేయాలి
### - కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు ఎల్లమయ్య

**లింగంపేట్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటూ పార్టీకి బాధ్యతయుతంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు వంజరి ఎల్లమయ్య అన్నారు. మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్, మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అబిష్టం మేరకు ఇందిరమ్మ కమిటీని ఏకగ్రీవంగా నియమించడం జరిగిందన్నారు.ఇందిరమ్మ కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎండి సాజిద్ ఖాన్,అర్కారి ఆగమయ్య,మాసుల కృష్ణమూర్తి, కీసరి అజయ్,కేతావత్ బన్సీలాల్,ఫెరోజా బేగం,బండారి స్వప్న లను నియమించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీని అభినందిస్తూ ఇందిరమ్మ కమిటీ పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ ఐ కమండ్ ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ గౌడ్,యూత్ అధ్యక్షుడు సాయిబాబా,మాజీ ఎంపిటిసి బండారి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాసుల శివయ్య, వాసిం, యాదగిరి, బాగయ్య, సంజీవరెడ్డి, నాగరాజు, రమేష్, సతీష్, రాజమౌళి, నాగరాజు గౌడ్, బక్క నారాయణ, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటుపడుతాం

**బిక్కనూర్, అక్టోబర్ 14 సూర్య మేజర్ న్యూస్ :**





రైతుల సంక్షేమం కోసం తమ వంతుగా కృషి చేస్తామని, మండలంలోని బస్వాపూర్, కాచాపూర్ సింగిల్ విండో సొసైటీల పర్సన్ ఇన్చార్జులు లింగాల కృష్ణ గౌడ్, నాగర్తి మల్లారెడ్డి లు చెప్పారు. సోమవారం ఆయా గ్రామాలలోని సింగిల్ విండో సొసైటీ కార్యాలయలలో వారు పర్సన్ ఇన్చార్జులుగా పదవి బాధ్యతలు చేపట్టారు. బస్వాపూర్ సొసైటీలో జరిగిన పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు వెంకన్నగారి బాగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, గ్రామ నాయకులు సిద్ధి రాములు, తుడుం జీవన్ సొసైటీ సీఈఓ మహేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

**కాచాపూర్ లో..**

మండలంలోని కాచాపూర్ సింగిల్ విండో సొసైటీ పర్సన్ ఇంచార్జ్ గా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి డైరెక్టర్ లింగాల కిష్టా గౌడ్ సోమవారం సొసైటీ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సొసైటీ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రెండు రోజుల్లో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాపర్తి రాజా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బైండ్ల దశరథం, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కమ్మరి అశోక్ నాయకులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**బిక్కనూర్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఇసన్నపల్లి గ్రామ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని జిల్లా సర్పంచుల పొరం మాజీ కార్యదర్శి, గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కోరారు. సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వ సలహాదారుని దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షుడు తిరుమల్ స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాదగౌడ్, మంద రాములు, సిద్ధి రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

**బిక్కనూర్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని ఇసన్నపల్లి గ్రామానికి చెందిన బొల్లం సిద్దయ్య అనే వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సిద్దయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు చేసే పరిస్థితి లేకపోవడంతో, విషయం తెలుసుకున్న జిల్లా సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి, గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల్ స్వామి, మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మంద రాములు, సత్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మంద నరేష్, సిద్ధిరాములు, గ్రామస్తులు ఉన్నారు

## స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బిక్కనూర్, అక్టోబర్, 14 సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన బాజే లింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సోమవారం లింగం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రాణ స్నేహితుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. లింగం కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు బుర్రి గోపాల్, బిక్షపతి, బాలా గౌడ్, స్వామి ఉన్నారు

## కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య

**లింగంపేట్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామానికి చెందిన గాదం ప్రణీత్ 20 అనే యువకుడు కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై అరుణ్ తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి చిన్న తనంనుండి కడుపులో నొప్పి ఉండడంతో ఆపరేషన్ చేయించి కంతి తొలగించినారని అంతే కాకుండా అప్పెండెక్స్ ఆపరేషన్ కూడా చేశారని ఆపరేషన్ చేసిన తరచు ప్రణీత్ కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. హైదరాబాద్ లో కూలి పని చేస్తూ ఉండేవాడని దసరా పండుగ కోసం స్వగ్రామానికి వచ్చాడని దసరా పండుగ ముగించుకొని ఈనెల 13 న రాత్రి అందాజ 9:30 కు కుటుంబ సభ్యులతో భోజనం చేసి లోపల రూమ్ లో పడుకున్నాడు కుటుంబ సభ్యులు వేరే రూమ్ లో పడుకున్నారు.ఈనెల 14 తెల్లవారుజామున ప్రణీత్ తల్లి అనురాధ రూమ్ లోకి వెళ్లి చూడగా ప్రణీత్ ఎరుపు రంగు చీరతో ఉరి వేసుకొని వేలాడుతు మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుని తండ్రి గాధం సాయిలు ఫిర్యాదు మేరకు శవానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. మృతునికి చెల్లెలు వైష్ణవి, తల్లి అనురాధ ఉన్నారు.

## మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో వ్యక్తి పై దాడి

**కామారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**




- కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూరులో వెలుగు చూసిన ఘటన
- గాయపడిన వ్యక్తిని కామారెడ్డి ప్రభుత్వాసుపత్రి కి తరలింపు

మంత్రాలు చేస్తున్నాడనితో ఓ వ్యక్తిపై ఆదివారం అర్ధరాత్రి దాడికి పాల్పడిన ఉదంతా మీది కామారెడ్డి పట్టణ పరిధిలోని అడ్లూరు గ్రామ నికి చెందిన గడ్డమీది సాయిలు గతంలో మంత్రాలు చేస్తున్నాడని గ్రామస్తులు చుట్టుపక్కల వారు దాడి చేశారు. దీంతో సాయిలు గత కొద్దిరోజుల కామారెడ్డి లోని కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. అడ్లూరు లోని ఇంటిలో వదిలి వెళ్ళిన సామానును తీసుకువెళ్లేందుకు ఆదివారం వచ్చారు. మళ్లీ మంత్రాలు చేస్తున్నాడని అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి మళ్లీ దాడి చేశారు.దీంతో సాయిలు తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .గాయపడిన సాయిలు కుటుంబ సభ్యులు దేవుని పల్లి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విజయదశమి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమం

**కామారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**




విజయదశమి పండుగ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకున్నందున జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రోజున కలెక్టరేట్ లో అలయ్ బలాయ్ కార్యక్రమాన్ని ఉద్యోగ సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. రానున్న కాలంలో ఇదే పద్ధతిలో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దసరా పండుగ నేపథ్యంలో జమ్మి ఆకులను కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఒ.రాజారాం, దయానంద్, టీఎన్జీవో అధ్యక్షులు ఎన్.వెంకట్ రెడ్డి, కార్యదర్శి సాయిలు, టీ.జి. ఒ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## కామారెడ్డి జిల్లాలో విద్యుత్ శాఖ అధికారుల బదిలీలు

**కామారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**


- ముగ్గురు ఏడీ ఈ లు 16 మంది ఏఈలు బదిలీ
- ఎస్ ఈ రమేష్ కుమార్ వెల్లడి



కామారెడ్డి జిల్లాలో విద్యుత్ శాఖల్లో భారీగా బదిలీలు జరిగాయి రెండు సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహించిన అధికారులను బదిలీ చేసినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరిటెండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు సోమవారం తెలిపారు. కామారెడ్డి జిల్లా దోమకొండ ఏ డి ఈ గా ఉన్న కిరణ్ చైతన్య కామారెడ్డి కన్స్ట్రక్షన్ ఏడీఈ గా బదిలీ ,ఎల్లారెడ్డి ఏడిఈ గా ఉన్న సుదర్శన్ రెడ్డి దోమకొండకు బదిలీ, కామారెడ్డి కమర్షియల్ విభాగంలో ఉన్న ఏడిఈ మల్లేష్ లింగంపేటకు బదిలీ అయ్యారు. ఏ ఈలుగా ఉన్న బాలాజీ బాన్సువాడ ఏఈగా పనిచేసి బిక్కనూర్ నార్త్ కు , గోపికృష్ణ కామారెడ్డి టీఆర్ఈ లో నుంచి మద్నూర్ ఏ ఈ గా బదిలీ అయ్యారు. సదాశివ నగర్ ఏఈగా పనిచేసిన ధర్మయ్య కామారెడ్డి కమర్షియల్ విభాగం కు బదిలీ అయ్యారు. ఎల్లారెడ్డి నుంచి తిరుపతిరెడ్డి మాచారెడ్డికి బదిలీ కాగా వెంకటేష్ కామారెడ్డి కమర్షియల్ విభాగం నుంచి కామారెడ్డి టు ఏ ఈ గా బదిలీ అయ్యారు. గాంధారిలో ఏ ఈ గా పనిచేసిన సతీష్ రెడ్డి కామారెడ్డి టెక్నికల్ విభాగానికి బదిలీ అయ్యారు. నాగిరెడ్డిపేటలో పనిచేసిన మనోరంజన్ కామారెడ్డి ఎం ఆర్ టి కి బదిలీ అయ్యారు. బి బి పేట ఏఈ గా పనిచేసిన దివ్య గాయత్రి బాన్సువాడకు బదిలీ అయ్యారు. కామారెడ్డి ఎం ఆర్ టి వి భాగంలో పనిచేసిన హనుమంత రెడ్డి కామారెడ్డి టి ఆర్ ఈకి బదిలీ అయ్యారు. మాచారెడ్డి లో పనిచేసిన వెంకట రమణాచారి ఎల్లారెడ్డి కి బదిలీ అయ్యారు. దోమకొండలో పనిచేసిన ప్రదీప్ కుమార్ కామారెడ్డి హెచ్ టీ మీటర్స్ కు బదిలీ అయ్యారు. బాన్సువాడ లో పనిచేసిన నామ్ దేవ్ రాజంపేటకు బదిలీ అయ్యారు. కామారెడ్డి పట్టణ టు ఏఈగా పనిచేసిన జ్యోతి నాగిరెడ్డి పేటకు బదిలీ అయ్యారు. భిక్కనూర్ నార్త్ ఏఈగా పనిచేసిన రామలక్ష్మి కామారెడ్డి పట్టణ త్రి కి బదిలీ కామారెడ్డి 3 ఏఈగా పనిచేసిన లక్ష్మణ్ గాంధారికి బదిలీ అయ్యారు. మదుర్నూర్ ఏఈగా పనిచేసిన అరవింద్ బాన్సువాడకు బదిలీ అయినట్లు కామారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు పేర్కొన్నారు.

## టిపిసిసి చీఫ్ ను కలిసిన జిల్లా సోషల్ మీడియా టీం సభ్యులు

**భీమ్‌గల్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



సోషల్ మీడియా విభాగం సభ్యులు టిపిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి,నిజామాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ బైరబోయిన రమేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ కమిటీలో సోషల్ మీడియా వారియర్స్ కు చోటు కల్పించాలని కోరారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్లో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై,ప్రజా సమస్యలపై ప్రజలకు మద్దతుగా ప్రశ్నించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రజలకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకుల వీడియోలను,పార్టీ 6 గ్యారంటీలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందని,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి సోషల్ మీడియా టీం క్రియాశీలకంగా పనిచేసిందని అన్నారు.కాబట్టి సోషల్ మీడియా టీంకు ఇందిరమ్మ కమిటీలో అవకాశం ఇవ్వడం ద్వారా వారిని గుర్తించినట్లు అవుతుందని వినతి పత్రంలో పేర్కొన్నాడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొనకంటి రాజేష్,బాల్కొండ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీరామ్ రవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక..

**రాజంపేట, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



రాజంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, అధ్యక్షులుగా బెస్త చంద్రము. ఉపాధ్యక్షులుగా బోయిని రమేష మేకల నరసింహులు ఎంపిక చేయబడ్డారు. అలాగే అనుబంధ సంస్థల కమిటీలను మహిళా కమిటీలను కూడా పూర్తిచేయడం జరిగింది. రాజంపేట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా దొబ్బల సుగుణను ఎన్నుకున్నారు. ఈ కమిటీల ఎంపిక మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కే బాలాజీ, మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ అలీ, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ వార్డు సభ్యుడు ఇమ్రాన్ అలీ, సొసైటీ డైరెక్టర్ సాయి బాబా, తొడంగల్ సిద్ధ రాములు, షాదుల్ NUSI మండల అధ్యక్షుడు జమీల్ గారు, పుట్ట గణేష్, అందాల సురేష్, రహమత్, అల్తాఫ్, దొబ్బల భీమయ్య. పాల్గొన్నారు.

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్..

**రాజంపేట, అక్టోబర్14, సూర్య మేజర్ న్యూస్**



రాజంపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ నల్లవెల్లి అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వడ్లకు క్వింటలుకు రూ. 2320 మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. PACS ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మద్దతు ధరపై రైతులు తమ పంటను విక్రయించవచ్చని, ఈ క్రమంలో వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో PACS ఉపాధ్యక్షుడు రమేష్, డైరెక్టర్లు బాలయ్య, బాగయ్య, సుధాకర్ రెడ్డి, సాయిబాబా, నర్సవ్వ, మరియు రైతులు సిద్ధిరాములు, శ్రీనివాస్, నారాయణ, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. అదనంగా, AO సునీతా, AEO శిల్ప, మానిటరింగ్ అధికారి మసియోద్దిన్, CEO వెంకటేశ్వర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పది రూపాయల నాణేలు చెల్లుతాయి

**- నాగిరెడ్డి పేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ సాగర్ షిండే**

**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



పది రూపాయల నాణ్యాలు చెల్లుతాయని యూనియన్ బ్యాంక్ నాగిరెడ్డిపేట బ్రాంచ్ మేనేజర్ సాగర్ షిండే అన్నారు. ప్రజల్లో 10 రూపాయల నాణెం చెల్లవు అన్న అపోహను వారిలో తొలగించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పది రూపాయల నాణేలు చెల్లుతాయని ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. పది రూపాయల నాణేలు చెల్లుతాయని ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు ఆర్బిఐ జారిచేసిన స్టిక్కర్లను మండల కేంద్రంలోని అన్ని వాణిజ్య, వ్యాపార, కిరాణా, హెూటల్లు ఇతర దుకాణాల వద్ద గోడలపై అతికించి పది రూపాయల నాణేలు ప్రజల వద్ద నుండి తీసుకోవాలని సూచిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. పది రూపాయల నాణేలు చెల్లవని చెబుతూ ప్రజల వద్ద నుండి నాణేలు తీసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. యూనియన్ బ్యాంక్ నాగిరెడ్డిపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ సందీప్ సోమవారం మండల కేంద్రంలోని అన్ని వ్యాపార దుకాణాల వద్ద గోడలపై స్టిక్కర్లను సిబ్బందితో అతికిచారు. పది రూపాయల నాణ్యాలు చట్టబద్ధమైనవని వీటిని ప్రజలు, వ్యాపారులు రోజువారి లావాదేవీలకు ఉపయోగించవచ్చని మేనేజర్ సాగర్ సిండే తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**





సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరం లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోనిప్రజల వివిధ సమస్యలపై దరఖాస్తుదారులు ఆర్జీలను సమర్పించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించితగు చర్యలు నిమిత్తము సంబంధిత అధికారులను అందజేశారు. ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ కమిటీలను ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ప్రజావాణి పెండింగ్ సేకరణ అంశాలపై జిల్లా లా కలెక్టర్ వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో మున్సిపల్ వార్డ్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలుపుతూ సంతకం చేసిన జాబితాను జిల్లా కలెక్టర్కు సమర్పించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల మేరకు సర్వే టీములు సర్వే త్వరగా చేయాలని, క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారుల చేయాలని తెలిపారు. ప్రజావాణిలో దరఖాస్తులను పరిశీలించి సత్వరమే చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా గతవారం 18,182ఆర్జీలు రాగా దీని పరిశీలించి సంబంధిత అధికారులు 17,455ఆర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందని, మిగతా 727ఆర్జీలలో 533పెండింగ్లో ఉన్నాయని, 194దరఖాస్తులు ఇతర శాఖలకు చెందినవని, వాటిని ఆయా శాఖలకు బదిలీ చేశారని తెలిపారు. ఈరోజు 49ఆర్జీలు రావడం జరిగింది. పెండింగ్ లో ఉన్న ఆర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం సేకరణకు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత మండల జిల్లా స్థాయి అదికారులు పరిశీలించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి జెడ్పిసిఈఓ చందర్ జిల్లా అధికారి సురేందర్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మాక్లూర్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



మాక్లూర్ సహకార సంఘం పరిధిలోని ఢీకంపల్లి గ్రామంలో విండో ఛైర్మెన్ బూరోల్ల అశోక్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అధికారంలోకీ వచ్చిన 10 నెలల కాలంలోనే 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందని, సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన మిగిలిన 25 లక్షల మంది రైతులకు 13 వేల కోట్లు త్వరలోనే మాఫీ చేస్తుందని,ఈ ఖరీఫ్ సీజను లో రైతులు పండించిన సన్న వడ్ల ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందని,కాబట్టీ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను సహకార సంఘాలలో విక్రయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ గుండరం శేఖర్,కాంగ్రెస్ నాయకులు కాలగడ్డ శ్రీకాంత్,సొసైటీ డైరెక్టర్ మాచ్చర్ల చిన్నయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు కాలగడ్డ వినోద్, ప్రణీత్, అన్వేష్, భారత్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

**లింగంపేట్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



లింగంపేట్ మండలంలోని కంచువ-ంల్ గ్రామ బస్టాండ్ వద్ద పంది అడ్డం మచ్చి ద్విచక్ర వాహనంకు ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గాంధరి మండలం వంద్రికల్ గ్రామానికి చెందిన దమ్ము,తన భార్య పిల్లల్ని తీసుకొని బంధువుల దేగ్గరికి లింగంపేట్ మండలంలోని కొండాపూర్ తాండాకి గులాబ్ సింగ్ ఇంటికి దసరా పండుగ వస్తుండగా కంచుమల్ బస్టాండ్ వద్దకు రాగానే పంది అడ్డు వచ్చి షైన్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వారు అక్కడి కక్కడే పడ్డారు. దమ్ము కుమారుడు శ్రావణ్ కు కాలు విరుగగా భార్య గంగుబాయికి తలకు బలమైన గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ కారులో జిల్లా కేంద్రంలోని మెడికేర్ ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు కౌన్సిలింగ్ కు హాజరు కావాలి - ఎంఈఓ షాకత్ అలీ, లింగంపేట్

**లింగంపేట్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

డీఎస్సీ 2024 లో ఎంపికై అపాయింట్ మెంట్ పొందిన అభ్యర్థులు నేడు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ కు నిర్ణీత సమయంలో హాజరుకావాలని మండల విద్యాధికారి షౌకత్ అలీ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్కూల్ అసిస్టెంట్స్,ఫిజికల్ డైరెక్టర్స్,లాంగ్వేజ్ పండిట్ ఆల్ సబ్జెక్ట్స్,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్,మధ్యాహ్నం రెండు గంటల నుండి ఎస్జిటి తెలుగు,ఎస్జిటి ఉర్దూ,ఎస్జిటి మరాఠీ,ఎస్జిటి స్పెషల్ ఎడ్యుకేషన్,అభ్యర్థులు కచ్చితంగా కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. నిర్ణీత సమయంలో హాజరుకాని అభ్యర్థుల ప్లేస్ లో మిగిలిపోయిన ఖాళీలో పోస్టింగులు ఇతర అభ్యర్థులకు ఇవ్వబడతాయని జిల్లా విద్యాశాఖ ఆదేశం అన్నారు. దానికి వారే బాధ్యత వహించవలసి వస్తుందని ఇట్టి విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం ఉండదన్నారు. కౌన్సెలింగ్ హాజరయ్యే అభ్యర్థులు తమ నియామక పత్ర లతోపాటు 3 పాస్ ఫోటో సైజ్ ఫోటోలు తీసుకురావాలని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..! - మాజీ మున్సిపల్ చైర్మన్

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**




ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన ఓట్లెం గంగారాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి,బాధిత కుటుంబానికి 5 వెల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విదంగా కృషి చేస్తామని తెలిపారు,ఆయనతో పాటు మాజీ ఎంపిటిసి గంట సాయిలు, ఓబీసీ అధ్యక్షుడు కమ్మరి భాస్కర్, యమా రాజయ్య, భూషణం, కన్నెబొయిన అంజయ్య,వెంకట్ రాములు, నర్వ శంకర్, ప్రకాష్,రమేష్,సాయి, తదితరులు ఉన్నారు..

## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాలు, వ్యవసాయం, పాక్స్, తదితర శాఖల అధికారులతో వరి కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు,మూడు రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పూర్తయిందని, కొనుగోళ్లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 419 వరి కొనుగోళ్ళ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో 392 వ్యవసాయ పరపతి సంఘం (పాక్స్), 27 ఐ.కే.పి. కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రాల్లో అవసరమైన తేమ కొలిచే యంత్రం, టార్పాలిన్, గాని సంచులు, ఫ్లెక్సీ, త్రాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సి.ఏం.ఆర్. సేకరణ పూర్తి చేయాలని, మిలర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా సహకార అధికారి, డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి సీఎంతో ప్రత్యేక సమావేశం

(మొదటిపేజీ తరువాయి..)



50వేల వరకు ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. గత కేసీఆర్ ప్రభుత్వం 10ఏళ్లలో 30వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రుణ మాఫీ విషయంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో బిఅర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంతో మాజీ మంత్రి హరీష్ రావు బేరీజ్ వేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారని, పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు. ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బిఅర్ఎస్ కే నష్టం జరుగుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ప్రాణహిత 20, 21వ ప్యాకేజీ పనులు వేగవంతం చేస్తామన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల ఆవశ్యకత ఉందని, సిఎంసి మెడికల్ కాలేజీ ని పున ప్రారంభిస్తామని వెల్లడించారు. అర్ వో బి విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, నిజామాబాద్ స్మార్ట్ సిటీ రావాల్సిన అవసరం ఉందని ఎంపి అరవింద్ కృషి చేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ కార్పొరేటర్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో మున్సిపల్ కేంద్రంగా మారనున్న బిచ్కుంద

(మొదటిపేజీ తరువాయి..)


ఆదాయ వ్యయాల పరిశీలనకు పట్టణాభివృద్ధి శాఖకు చెందిన ప్రత్యేక బృందం త్వరలో పర్యటించనుంది మండల కేంద్రంలోని ఇతర సౌకర్యాలు ఆదాయ పెంపకం ఉన్న మార్గాలు పరిశీలిస్తారు. మౌలిక వసతులు కల్పించి ప్రగతి పనులు చేపడితే బిచ్కుంద పట్టణం మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నది అన్నారు. ముఖ్యంగా నిధులకు ప్రగతి కుంటుపడుతుందని పురపాలకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేకంగా నిధులు మంజూరు అయ్యే అవకాశాలు నిండుగా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బారసా ప్రభుత్వ హయాంలో అడుగులు బరాస ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే ఎమ్మెల్యే హన్మంత్ షిండే రావడంతో బిచ్కుంద, పిట్లం పంచాయతీలను పురపాలికలుగా మార్చేందుకు ప్రతిపాదనలు చేశారు. పరిశీలించిన జిల్లా యంత్రాంగం బిచ్కుంద ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించింది ఆ తర్వాత పట్టణాభివృద్ధి శాఖకు చెందిన అధికారులు సైతం పర్యటించి నివేదికలు తయారు చేశారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో ప్రతిపాదన అటకెక్కింది. ప్రస్తుతం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సూచనలతో జిల్లా పంచాయతీ అధికారులు మరోసారి ప్రతిపాదనలు రూపొందించి కలెక్టర్ కు నివేదించారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆమోదముద్ర వేసి దస్త్రాన్ని ప్రభుత్వానికి పంపగా పట్టణాభివృద్ధి శాఖకు చేరింది. పురపాలికగా మార్చేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నివేదించినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ వెల్లడించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ., తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వాన కాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం దాన్యానికి ప్రోత్సహకంగా క్వింటాలుకు 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని, ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- రూపాయలకు, కామన్ గ్రేడ్ 2300/- రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా, తేమ 17% లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, దుద్దాల అంజిరెడ్డి, ఏజాస్, పట్టణ ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.





# బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక బోల్తా పడ్డ లారీ

**కామారెడ్డి, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

**(మొదటిపేజీ తరువాయి..)**
బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తికాక తాత్కాలికంగా వేసిన రోడ్డు తో 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఆరుగురు మృత్యువాత పడ్డారు. అయినా అధికారులు చలించడం లేదు. బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తికాక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని ఈ రోడ్డు వెంట వెళ్లే రామారెడ్డి, పోసానిపేట్, గిద్ద, రెడ్డిపేట్, రాధాయిపల్లి, గోకుల్ తండా, అన్నారం, మోషన్ పూర్ రాజమ్మ తండా, కన్నాపూర్, కన్నాపూర్ తండా తో పాటు నిజాంబాద్ జిల్లా పరిధిలోని తూంపల్లి, కొండాపూర్, గడుకోల్ తదితర గ్రామాల ప్రజలు నిత్యం ద్విచక్ర వాహనాలపై వేలాదిమంది వెళ్తున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైన పనులు ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్ సగం వరకు పనులు చేసి వదిలిపెట్టారు. నిధులు ఇవ్వడం లేదని పనులు చేయడం లేదని కాంట్రాక్టర్ వాపోతున్నాడు. దీంతో ఈ ప్రాంతం నుంచి ప్రయాణించే ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. గతంలో ఉన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్లు గంగమ్మ బ్రిడ్జి నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయించారు. పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ స్లాబ్ లెవెల్ వరకు బ్రిడ్జి నిర్మాణం పనులు జరిగిన బిల్లులు ఇవ్వడం లేదని కాంట్రాక్టర్ పనులను మధ్యలో నిలిపి చేతులెత్తేశారు. స్థానిక ప్రస్తుత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు బ్రిడ్జి నిర్మాణం పనులపై ఈ ప్రాంత ప్రజలు వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రాణాలు పోతున్నాయని చెప్పడంతో సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులను ఎమ్మెల్యే వెంటనే ఆదేశాలు



జారీ చేశారు. పనులు పూర్తి చేయాలని కోరిన కూడా నెలరోజుల్లో పూర్తిచేస్తామని చెప్పిన అధికారులు ఆరు నెలలు అవుతున్న పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి లారీ లోడుతో వెళ్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలికంగా వేసిన మొరం రోడ్డు గుంతల మయం కావడంతో పెద్ద వాహనాలు వస్తే బోల్తాపడడం జరుగుతుందని రామారెడ్డి జేఏసీ నాయకులు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకుని ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణం పనులను పూర్తి చేయించాలని కోరుతున్నారు. నిత్యము ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టించుకోవాలని అధికారులను కోరుతున్నారు. కాంట్రాక్టర్లు బిల్లు ఇప్పించి పనులు పూర్తి చేయించాలని వారు కోరుతున్నారు. లేకుంటే వారం రోజుల వరకు వేచి చూసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని రామారెడ్డి జేఏసీ నాయకులు తెలిపారు. సుమారు 10 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని అందరికీ ఇబ్బందులు జరుగుతున్నాయని రాత్రి వేళలో మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

# 16న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సు

**నిజామాబాద్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**

- హాజరుకానున్న కృష్ణ మాదిగ
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టులో ఆమోదించబడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపడుతూ మాదిగ, ఇతర ఎస్సీ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా ఈనెల 16న నిజామాబాద్ లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం సదస్సు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సదస్సు నిజామాబాద్ నగరంలోని శ్రావ్య గార్డెన్ లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. మాదిగ, ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేయకపోవడం తీవ్రంగా ఉద్యోగ రంగంలో నష్టపోతుందని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల



రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేస్తుందని, సదస్సులో మందకృష్ణ మాదిగ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా తొందరగా వర్గీకరణ చేయకపోతే మాదిగ ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. సదస్సుకు 33జిల్లాల ఎమ్మార్పీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరవుతున్నారని పోశెట్టి తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ శ్రేణుల, అనుబంధ సంఘాల ఉద్యోగస్తులు అధిక మొత్తంలో హాజరై రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మైలారం బాలు మాదిగ, ఉద్యోగస్తుల జాతీయ నాయకులు తెడ్డు గంగారాం మాదిగ, మాదిగ ఉద్యమస్తుల రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ, జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మైలారం గంగాధర్ మారుతి, గద్దల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై దుమ్ముతో దుకాణ యజమానులు రాస్తారోకో

**బీర్కూర్, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



బీర్కూర్ మండల కేంద్రంలో రహదారి పనులు గత 20 రోజుల నుండి నిలిచిపోవడంతో రహదారిపై వెళ్లే వాహనాల వలన విపరీతంగా దుమ్ము చేరుతుందని దుకాణదారులు తెలిపారు. మండల కేంద్రంలోని నాలుగు వరుసల రహదారి నిర్వహణలో తీవ్ర జాప్యం కారణంగా రహదారిపై కంకర వేయడం వలన ద్విచక్ర వాహనదారులు ప్రమాద బారిన పడటంతో పాటు దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రహదారిపై వెళ్లే వాహనాల వల్ల దుకాణాలలో మరియు చుట్టు పక్కల నివాసాలలో దుమ్ము చేరుతుందని ప్రతిరోజు వాటర్ ట్యాంకు ద్వారా నీళ్లు చల్లడం లేదని ప్రజలు తెలిపారు. దయచేసి రహదారి పనులు త్వరగా ముగించి మండల ప్రజలకు మేలు కలగజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొల్ల గంగాధర్, బస్వరాజ్, క్యాకప్ప, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోలు ప్రారంభం - కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**(మొదటిపేజీ తరువాయి..)** ధర రూ. 7,521/- లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సమాచారం మేరకు జిల్లాలో సుమారు 2.36 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరణకు అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రైవేటు ధర క్వింటాలుకు రూ. 7500/- లకు పైగా ఉన్నట్లు సమాచారం ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, కొనుగోళ్లు చేసి ఆ మిల్లులకు పంపించడం జరుగుతుందని సి.సి. ఐ. అధికారులు తెలిపారని అన్నారు. ముఖ్యంగా కొనుగోళ్ళ గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. గతంలో లాగా తెలుగు, మరాఠీ భాషల్లో రికార్డింగ్ చేసి ప్రచారం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని మిల్లర్లకు తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన పత్తి కి మూడు రోజుల్లో చెల్లింపులు చేయాలని అన్నారు. అనంతరం పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, సి.సి. ఐ. ఇన్చార్జి ఓబుల్ రెడ్డి, డిఎస్పీ , జిల్లా ఫైర్ అధికారి,తూనికలు కొలతల అధికారి, ఆర్టీవో, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం..

**నాగిరెడ్డి పేట, అక్టోబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :**



నాగిరెడ్డిపేట మండలంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన రామక్క పల్లి గ్రామానికి చెందిన జోడు సాయిలు మృతి చెందిన సంఘటన రాఘవ పల్లి తండా వద్ద ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని రామక్క పల్లి గ్రామానికి చెందిన జోడు సాయిలు అనే వ్యక్తి తన టీవీఎస్ ఎక్స్ ఎల్ పైన ఇంటికి వెళ్తుండగా రాఘవపల్లి తండా సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడని స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన రాములు ను చికిత్స నిమిత్తం108 వాహనంలో ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా, అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని స్థానికులు తెలిపారు. జరిగిన ఈ రోడ్డు ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే మృతుడు రాములు తనంతట తానుగా మోటార్ సైకిల్ పై నుండి పడి చనిపోయాడా లేక ఏదైనా గుర్తుతెలియని వాహనం అతని వాహనాన్ని ఢీ కొట్టిందా అనే వివరాలు విషయం తెలియాల్సిఉంది. రోడ్డు ప్రమాదం సంఘటన తెలుసుకున్న స్థానిక ఎస్సై మల్లారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు.